

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 24 ఆగస్టు 2025

పేజీలు 8





- అత్యాధునిక ఆయుధాలతో చిమ్మ చీకట్లో శ్రీశైలం డ్యాం భద్రతపై ఆక్టోపస్ మాక్ డ్రిల్
- డ్యాం భద్రతపై వివిధ శాఖలతో సమీక్ష సమావేశం
- ఆక్టోపస్ డీఎస్పీ లు రంగబాబు, తిరుపతయ్య ఆధ్వర్యంలో 38 మంది అక్టోపస్ దళం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కమాండో విభాగమైన ఆక్టోపస్ ఆధ్వర్యంలో "ఆపరేషన్ శ్రీ జల్ " పేరుతో శనివారం శ్రీశైలం డ్యాం వద్ద సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు.అక్టోపస్ డిఎస్పిలు ఎ.ఎన్.రంగబాబు,ఐ.తిరుపతయ్య ఆధ్వర్యంలో 38 ఆక్టోపస్ పోలీసులు అత్యాధునిక ఆయుధాలతో చిమ్మ చీకట్లో శ్రీశైలం డ్యాం భద్రతపై మాక్ డ్రిల్ నిర్వహించారు.రాత్రి సమయంలో డ్యాం పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి..చిమ్మ చీకటిలో దట్టమైన కొండల నడుమ ఉన్న శ్రీశైలం జలాశయంపై ఆక్టోపస్ భద్రత దళం మాక్ డ్రిల్ చేపట్టింది. శ్రీశైలం జలాశయం భద్రత..

శ్రీశైలం,మేజర్ న్యూస్ :

మిగతా 2లో

## వైభవంగా నల్లగుట్టయ్య స్వామి మహోత్సవం

- హరిహర నామస్మరణంతో మారుమ్రోగిన స్వామి వారి దేవాలయం
- కోండల్లో భక్తుల పరవశం కోండగుహల్లో వెలసిన కూర్మావతారం



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** నాటి ఆచారాలు నేటికి శ్రావణ మాసం సందర్భంగా భక్తీశ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతంలో శ్రావణమాసం వచ్చిందంటే చివరి శనివారం వరకు భక్తీభావంతో పూజలు చేస్తూ, శాఖాహారానికి పరిమితం అవుతారు. కోరిన కోర్కెలు తీర్చి పాడిన పంటలు, వర్షాధారంతో పంటలు పండుతాయో స్వామివారి జీవిత చరిత్ర ప్రత్యేకత. ప్రతి రైతు ముందుగా స్వామి వారి కార్యక్రమం లేనిదే పొలాల్లో పనులు మొదలు పెట్టరు. శ్రావణమాసం సందర్భంగా చివరి శనివారం రోజు ఆస్పరి మండలం హలిగేర గ్రామ సమీపంలో కొండల్లో వెలసిన కూర్మావతారం నల్లగుట్టయ్య స్వామి మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉదయం గంగపూజ, కలశ పూజ, పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అనుగ్రహం పొందిన భక్తులు హనుమప్పతాతకు ముందుగా పూజలు చేసిన తరువాత స్వామివారికి నైవేద్యం, పూజలు చేయడం ఇక్కడి ఆనవాయితీ. పూర్వం నుండి జరిగే కార్యక్రమాలు ఈ దేవాలయంలో నేటికి కొనసాగుతుండడం విశేషం. స్వామికి, భక్తునికి ఉన్న బంధం ఈ దేవాలయాన్ని దర్శిస్తే తెలుస్తోంది వారి బంధం.

## సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలి : కలెక్టర్ రంజిత్ భాషా

కె నాగలాపురంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్రాలో భాగంగా మొక్కలను నాటిన కలెక్టర్ హౌసింగ్ లే అవుట్ అంగన్వాడి కేంద్రంను పరిశీలించిన కలెక్టర్ రంజిత్ బాషా

గూడూరు మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై అధికారులు దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సూచించారు. కె నాగలాపురంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ సుంకుల పరమేశ్వరి దేవాలయం ఆవరణలో ఆయన మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

### స్వరాంధ్ర సాధనకు ప్రజలు

## భాగస్వాములు కావాలి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



కలెక్టరేట్ ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలు భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహిం చిన స్వచ్ఛ ఆంధ్రలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కార్యక్రమంలో ప్రజలు భాగ స్వాములు కావాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ ఆవాడకాన్ని తగ్గించాలన్నారు. జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామస్థా యి వరకు నిర్వహించే ఈకార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కలుగుతుం దన్నారు. ఈవిషయంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉప యోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. అనం తరం కలెక్టరేట్‌లో విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పిచ్చిమొక్కలు, చెత్త వ్యర్థాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తొలగించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

### వక్ఫ్ ఆదాయంలో 93 శాతం

## పేదల సంక్షేమానికే వినయోగం

- వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో ఉమ్మీద్‌పై అవగాహన సదస్సు
- రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ మొహమ్మద్ ఆలీ




మాట్లాడుతున్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ మొహమ్మద్ ఆలీ

**నంద్యాల నూనెపల్లె, మేజర్న్యూస్ :** వక్ఫ్ బోర్డు ద్వారా వచ్చే ఆదాయంలో 7 శాతం నిధులు సేకరిస్తుందని, మిగిలిన 93 శాతం ఆదాయాన్ని వక్ఫ్ డీడ్ల ప్రకారం పేదల సంక్షేమానికి, విద్యారంగం కోసం వినియోగిస్తుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ మొహమ్మద్ ఆలీ అన్నారు.

మిగతా 2లో

### విద్యుత్ కాంతుల నడుమ

## కృష్ణమ్మ పరవళ్ళు...

- శ్రీశైలం డ్యాం 10 గేట్లు కొనసాగుతున్న నీటి విడుదల
- ఇన్ ఫ్లో 4,70,192 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 4,80,612 క్యూసెక్కులు



సూర్య www.suryaa.com



# శ్రీశైలంలో " ఆపరేషన్ శ్రీ జల్ "

(మొదటిపేజీ తరువాయి..)

తీవ్రవాదుల కదలికలు గమనిస్తూ అనుకోకుండా జలాశయంపై తీవ్ర వాదులు చొరబడితే వారి చెర నుంచి అధికారులను,వ్యక్తులను ఎలా కాపాడుకోవాలనే అంశంపై తీవ్రవాదుల చర్యలను ఎలా ఎదురుకో వాలనే ప్రక్రియను రియల్గా అత్యాధునిక ఆయుధాలతో.. చాకచ క్యంగా ఉగ్రవాదులను ఎలా మట్టు పెట్టాలి..వారి చెరలో చిక్కుకు న్నవారిని ఎలా విడిపించాలి..వాళ్ల బారి నుంచి ఎలా బయటపడాలనే ప్రక్రియ అత్యద్భుతంగా ఉత్కంఠ వాతావరణంలో హై టెన్షన్ పరిస్థితు లకు సంబంధించిన మాక్ డ్రిల్ ను ఆక్టోపస్ పోలీసు బలగాలు నిర్వహించారు.అంతకంటే ముందు ఉదయం డ్యాం వ్యూ పాయింట్ వద్ద వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు.నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా సహకారంతో సజావుగా జరిగింది. డ్రిల్ సజావుగా కొనసాగేందుకు ముందు నుంచే సమన్వయాన్ని మెరుగుపర్చే ఉద్దేశంతో ప్రత్యేక కోఆర్డినేషన్ మీటింగ్ లో జల వనరుల శాఖ తోపాటు పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, రెవె న్యూ,అగ్ని మాపక,వైద్య, ఆరోగ్య తదితర శాఖల అధికారులతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్స్ వేణుగోపాల్ రెడ్డి,జయశంకర్, మండల తహ శీల్దార్ శ్రీనివా సులు, ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్, ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ బి.రాజేష్,రిజర్వు ఇన్స్పెక్టర్ జి.బాబు,మెడికల్ ఆఫీసర్ వాణి,ఫైర్ అధికారి రాజు, సివిల్ ఎస్సై సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆదాయంలో 93 శాతం పేదల సంక్షేమానికే వినియోగం

(మొదటిపేజీ తరువాయి..)



హాజరైన ముతవల్లీలు, కమిటీ సభ్యులు

శనివారం నంద్యాల వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో ఉమ్మీద్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మొహమ్మద్ ఆలీ ముఖ్య అతిథిగా పాల్గొని మా ట్లాడారు. కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల పరిధిలోని మస్జిదులు, దర్గాలు, ఆశూర్ఖానాలు, ఇతర వక్ఫ్ సంస్థల వివరాలను ఉమ్మీద్ పోర్టల్‌లో ఎంటర్ చేయడం ద్వారా పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యంగా ఉమ్మీద్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఉమ్మీద్ పోర్ట ల్‌లో వివరాలను ఎలా ఎంటర్ చేయాలి, దాని ప్రయోజనాలపై ముత వల్లీలకు స్పష్టమైన సూచనలు చేశారు. జిల్లా మైనార్టీల సంక్షేమ అధికా రి సయ్యదా సబీహా పర్వీన్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎక్కువ సం ఖ్యలో వక్ఫ్ సంస్థలు ఉన్నాయని, జిల్లా యంత్రాంగం, వక్ఫ్‌బోర్డ్ ప్రధా నకార్యాలయం సహకారంతో వక్ఫ్ ఆస్తులను ఆక్రమణల నుంచి రక్షిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ షేక్ నసీర్, వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్లు షేక్ ఇమ్రాన్, సయ్యద్ సోహైల్, ముక్తార్, మురాద్, అన్సారీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఖుద్దూస్‌బాషా, 300 మంది ముతవల్లీలు, నిర్వాహక కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మొహమ్మద్ ఆలీ, న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, చైర్మన్ అబ్దుల్ అజీజ్‌లకు ముతవల్లీలు ధన్యవాదాలు తెలిపారు.

# రహదారుల ఆక్రమణలు తొలగింపు

**:- కమీషనర్ విశ్వనాథ్**




స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని రహదారులపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న తోపుడు బండ్లు, హోర్డింగులు, బోర్డులు, స్టాల్స్, వాహనాలను తొలగించేందుకు శనివారం నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు నగరపాలక కమీషనర్ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. నగర వీధుల్లో అనధికారికంగా నిలిపిఉంచిన తోపుడుబండ్ల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, ప్రమాదాల అవకాశం పెరుగుతుందని కమీషనర్ స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యార్థం, రహదారి భద్రత కోసం ఈ డ్రైవ్ చేపట్టామన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమాల మార్గదర్శి సురవరం సుధాకర్ రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఉద్యమాల మార్గదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అడుగుజాడలు స్ఫూర్తిదాయకమని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఎర్రజెండా అజెండాతో కార్మిక, కర్షక, రైతుల హక్కుల కోసం నిరంతరం శ్రమించి సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడులు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి కర్నూలులో విద్యను అభ్యసించారని అదే విధంగా తన కుమారులను నంద్యాలలో విద్యాభ్యాసం చేయించారని అన్నారు. ఆయనకు ఉమ్మడి జిల్లాతో అనుబంధం ఉందన్నారు. భారతదేశ త్రివర్ణ పతాకాన్ని, ఎర్రజెండాను 40కి పైగా దేశాలలో అనుబంధ పార్టీలతో పాల్గొన్నారని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకుందాం

**బనగానపల్లె మేజర్ న్యూస్ :** మండలంలో ప్రతీ గ్రామములో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకొనే విధంగా తమకు సహకరించాలని బనగానపల్లె టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య లు పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో సిఐ మంజునాథ్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు దుగ్గి రెడ్డి కల్పన, లు మాట్లాడుతూ ఆదివారం నుండి గ్రామాలకు వినాయకుని విగ్రహాలు తెచ్చుకొని ప్రతిష్ఠించేవారు ఏలాంటి అల్లర్లకు పాల్పడకుండా విగ్రహాలను గ్రామాలకు తెచ్చుకోవాలని,అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని వినాయక ప్రతిష్ఠ మొదలు నిమజ్జనం వరకు విగ్రహ కమిటీ మెంబర్లు బాధ్యత వహించాలని అన్నారు.అనంతరం కేంద్ర గణేష్ ఉత్సవ సమితి సభ్యులు టంగుటూరి శీనయ్య, మల్లారెడ్డి లు మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా కులమతాలకు అతీతంగా అందరూ భక్తితో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో నాగేష్ బాబు,వేణుగోపాలయ్య, సాయిరాం మరియు వినాయక మండపాల సభ్యులు పాల్గొన్నారు.




# వైభవంగా నల్లగుట్టయ్య స్వామి మహోత్సవం

(మొదటిపేజీ తరువాయి..)

పల్లకీసేవ నిర్వహించిన తరువాత సాయంత్రం భక్తిశ్రద్ధలతో హరిహర నారాయణ నామస్మరణంతో భక్తులు రథోత్సవాన్ని మంగళవాయిద్యాలు, డప్ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కిటకిటలాడింది. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ రథోత్సవంలో ఏలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలి : కలెక్టర్ రంజిత్ భాషా

(మొదటిపేజీ తరువాయి..)

అలాగే అంగన్వాడి కేంద్రం, హౌసింగ్ లేవు పరిశీలించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలు మంజూరు అయిన నిర్మాణ పనులను వేగవంతం చేసి ఇళ్లను పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామంలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలని అవసరమైన చోట పైప్లైన్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే నిధులను మంజూరు చేస్తామన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ఆయన వెంట హౌసింగ్ పీడీ చిరంజీవి, ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో వాసర రెడ్డి, సర్పంచ్ నయోమి, తహసీల్దార్ వెంకటేష్ నాయక్, ఎంపీడీవో మధులత, మండలం టిడిపి అధ్యక్షుడు సురేష్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కె నాగలాపురంలో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కె నాగలాపురంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

# విద్యుత్ కాంతుల నడుమ కృష్ణమ్మ పరవళ్ళు...

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీశైలం జలాశయం 10 ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది .ప్రస్తుతం శ్రీశైలానికి జూరాల,సుంకేసుల, హంద్రీ ప్రాజెక్టుల ద్వారా 4,70,192 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. డ్యాం 10 గేట్లు,విద్యుత్ ఉత్పత్తి ద్వారా 4,80,612 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు.ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం881.70 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం 197.6717 టీఎంసీలుగా ఉంది. వీకెండ్ కావడంతో శ్రీశైలానికి సందర్శకుల తాకిడి పెరిగింది.విద్యుత్ కాంతుల నడుమ కృష్ణమ్మ పరవళ్లను తిలకిస్తూ సందర్శకులు ఆనందభరితులవుతున్నారు...

# అక్రమ మద్యం కేసులో వ్యక్తి అరెస్టు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలో శనివారం అక్రమ మద్యం విక్రయిస్తున్న జగదీష్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు 4వ పట్టణ ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వీకర్ సెక్షన్ కాలనీలో నివాసముంటున్న జగదీష్, చిదంబరరావురెడ్డిలు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తన సిబ్బందితో దాడి చేయగా చిదంబరరావు రెడ్డి పరారు కాగా జగదీష్ పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి సూపర్ ఫైన్ విస్కీ 10బాటిళ్లను స్వాధీనం చేసుకుని జగదీష్‌ను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచగా కోర్టు అతడికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

# జిఎన్ఎం పరీక్ష కేంద్రాల తనిఖీ

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న జీఎన్ఎం పరీక్షా కేంద్రాలను శనివారం తనిఖీ చేసినట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జనరల్ నర్సింగ్ మిడ్వైఫరి జిఎన్ఎం సప్లిమెంటరీ పరీక్షలు నిష్పక్షపాతంగా జరుగుతున్నాయని తెలిపారు. అభ్యర్థుల హాజరు వివరాలు, పరీక్ష నిర్వహణ తీరు, ఏర్పాట్లపై ఆరా తీసినట్లు తెలిపారు. మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా పకడ్బందీ ప్రణాళిక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 1వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయన్నారు. పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్‌గా ఆసుపత్రి ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ శివబాల, ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు, 14మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎన్ఎం ప్రిన్సిపల్ వినోదిని తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వెలుగోడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ జయపాల్ అధ్యక్షతన గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పీరా నాయక్, ఎంపీడీఓ మధుసుదన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ గౌడు, ఈఓఆర్డి మురారి, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఫోక్స్ కేసుల్లోని ముద్దాయిలకు కౌన్సిలింగ్ ఇచ్చిన డీఎస్పీ ప్రమోద్



సెల్ ఫోన్ అందజేస్తున్న డి.ఎస్.పి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన ముద్దాయిలకు శనివారం డీఎస్పీ ప్రమోద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. డీఎస్పీ కార్యాలయం ఆవరణలో ఫోక్సా కేసులో ఉన్న ముద్దాయిల కేసుల వివరాలను అడిగి తెలుసుకుని వారికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. మహిళలు /బాలికల స్వేచ్ఛకు భంగం కలిగించేలా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ , ఏదైనా అఘాయిత్యానికి పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ వారు ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండాలని, నిరంతరం శక్తి టీం బృందాలు, స్థానిక పోలీసులు మీ కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఫోక్సో కేసులలో నేరం రోజువైతే న్యాయస్థానం సుమారు 20 సంవత్సరాల జైలు శిక్ష, జరిమాన విధించడం జరిగిందని ఇప్పటికే కొన్ని కేసులలో తీర్పు వెలువరించడం జరిగిందని హెచ్చరించారు. ఫోక్సో కేసుల్లో ముద్దాయిలు గా ఉన్న మీ మీద ఏదైనా చిన్న ఫిర్యాదు వచ్చిన రౌడీషీట్ కేసు ఓపెన్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. మీ యొక్క ప్రవర్తనను మార్చుకొని మహిళలను/ బాలికలను గౌరవిస్తూ సమాజంలో మంచి పౌరులుగా మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చేలా జీవించాలని డి.ఎస్.పి ప్రమోద్ ముద్దాయిలకు సూచించారు.

ఫిర్యాదుదారులకు సెల్ ఫోన్లు అందజేసిన డి.ఎస్.పి: జిల్లా ఎస్పీ ఆధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు ట్రేస్ చేసిన మొత్తం 53 మొబైల్ ఫోన్లను ఫిర్యాదుదారులకు శనివారం డిఎస్పి ప్రమోద్ అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరిదైనా మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని లేదా పోర్టల్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) లో లాస్ట్ మొబైల్ వివరాలు నమోదు చేయాలన్నారు. అలాగే పోలీస్ చాట్‌బాట్ నెంబర్ 9121101107 కు సందేశం పంపి అవసరమైన వివరాలు నింపాలన్నారు. ఈ వివరాలు సెంట్రల్ డేటాబేస్‌లోకి చేరి, మొబైల్‌ను ట్రేస్ చేసిన తర్వాత యజమానులకు సురక్షితంగా తిరిగి అందజేయబడుతుంది" అని తెలిపారు. ఎస్పీ మార్గదర్శకత్వంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు పౌరులకు చేరువగా ఉంటూ టెక్నాలజీ ఆధారంగా సేవలు అందిస్తున్నారని, ఈ సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి.!

**-ఆర్డబ్లీఎస్ ఏఈ గోనె నాయక్.**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో శనివారం ఆర్డబ్లీఎస్ ఏఈ పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డబ్లీఎస్ ఏఈ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబ్లలే అవకాశం ఉందని అందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.వాటర్ హెడ్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు సుబ్రపరచాలని,బ్లీచింగ్ పౌడర్తో క్లోరోనేషన్ నీరు అందించాలని,పైపుల లీకేజి లేకుండా చూడాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచివడకట్టిన నీరు త్రాగాలని ప్రజలకు అవగాహన కలిపించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు.ఈకార్యక్రమంలో ఆర్డబ్లీఎస్ ఏఈ గోనెనాయక్,వివిధ గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యా యాత్రలు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి : విజయ కిరణం



**నంద్యాల మేజర్ న్యూస్ ప్రతినిధి, :** పట్టణంలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చదువుచున్న ఒకటవ రెండవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం శనివారం విద్యా యా త్రను నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు విద్యా యాత్రలో భాగంగా పొన్నాపురం గ్రామంలో మట్టి బొమ్మలు, విగ్రహాల తయారీని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొమీన్ ఫరాయతుల్లా మాట్లాడుతూ విద్యా యాత్రలు పిల్లల్లో సృజనా త్మకతను పెంపొందిస్తాయని, కొత్త విషయా లపై ఆసక్తి కలిగిస్తా యన్నారు. ముఖ్యంగా మట్టితో తయారు చేసిన బొమ్మలు పర్యావరణానికి మేలు చేస్తాయని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన బొమ్మలు నీటిని కలుషితం చేస్తాయని మట్టి విగ్రహాలు ఉపయోగించడం వలన నీటి కాలుష్యం నివారిం చవచ్చు" అని అన్నారు. తమ పాఠశాల ఎల్లప్పుడూ పిల్లలకు పుస్తకాలకతీత ంగా ప్రాయోగిక జ్ఞానం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించడంలో ముందు ంటుంది" అని పేర్కొన్నారు.

# నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం : కమీషనర్ పి.విశ్వనాథ్



అధికారులతో మాట్లాడుతున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బలమైన పునాదులు వేసేలా ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జమ్మిచెట్టు, సంకల్‌బాగ్, ఓల్డ్ పంప్‌హౌజ్‌ల వద్దనున్న మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలు చేపట్టాలని సూచించారు. మరో ఎస్టీపి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 5మైదానాల్లో క్రీడా సౌకర్యాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ఓఆర్ఆర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అలాగే మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. అక్కడ నగరపాలక సంస్థకు చెందిన 135ఎకరాల భూమిని సర్వే చేసి రక్షణ వలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాధవినగర్ సమీపంలో తాగునీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి మామిదాల పాడులో పారిశుద్ధ్య పనులను పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ఎంఈ మనో హర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, నరేష్, గంగా ధర్, క్రిష్ణలత, ఏఈలు ప్రవీణ్ కుమార్, వైష్ణ వి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయండి



**ఆదోని, మేజర్ న్యూస్ :** గణేష్ ఉత్సవాలను ఈనెల 27వ తేది నుండి 31వ తేదివరకు జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలని గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు వేణు గోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఆదోని గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవ సమితి సభ్యులు ఎగ్గటి ప్రతాప్, కునిగిరి నీలకంఠ, బసవన్న గౌడ్‌లు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడ గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకుందామన్నారు.దేవిశెట్టి ప్రకాష్, మారుతి రావు, ఆంజనేయులు, ఈరన్న, గోవిందా రావు, నాగరాజు గౌడ్, ఉపేంద్ర, శ్రీనివాస్, అంజయ్, శ్రీకాంత్, కాశీ, మహాదేవ్, వీరేష్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా...




ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులతో కళాశాల యాజమాన్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ మరియు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో స్థానిక కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ భూమా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నైపుణ అభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్ రెడ్డి లు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ అభ్యర్థులకు సూచనలు ఇవ్వడం జరిగింది. పది ప్రైవేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. 304 మంది అభ్యర్థులు హాజరు కాగా 134 మంది ఉద్యోగాలకు ఎంపి కయ్యారు. యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎం.వి.ఆర్ ప్లేస్మెంట్స్ , బ్లూ ఓషన్ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, ఫ్యూచర్ ప్రాపర్టీ, పేటీఎం, దొడ్ల డైరీ, టాటా క్యాపిటల్, స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది.

# పశు వైద్యశాల తనిఖీ



**గడివేముల మేజర్ న్యూస్ :** గడివేముల మండల కేంద్రమైన గడివేముల పశువైద్యశాలను శనివారం నాడు పాణ్యం అసిస్టెంట్ డైరెక్టర్ కే. కమలాకర్ తనిఖీ చేశారు. మండలంలో ఇటీవల 20 లేగ దూడలు మరణించడంతో ఆకస్మిక పశువైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్ కె. కమలాకర్ మాట్లాడుతూ గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పశువుల నుంచి రక్తం మరియు నాసిక ద్రవాలు, పెండను సేకరించి ఆ నమూనాలను పరీక్షలు నిర్వహించుటకు కర్నూల్ లో ల్యాబ్ కు పంపిస్తున్నామని తెలిపారు. వ్యాధికి గురైన పశువులను గుర్తించి పశు వైద్యాధికారులు. సాయి హరిణి, కార్తీక్ లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్, పశు వైద్య సిబ్బంది వ్యాధి సోకిన పశువులకు చికిత్స నిర్వహించి వ్యాధి సోకిన పశువులకు వ్యాధి నిర్మూలన చేయుటకు మరియు వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండేందుకు పాటించవలసిన జాగ్రత్తలను పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే. కమలాకర్ వివరించారు. గడివేముల పశువైద్యాధికారి సాయి హరిణి మరియు పశువైద్య సిబ్బంది రవి గత మూడు రోజుల నుండి పశువైద్య శాలలో ఉంటూ వ్యాధి సోకిన పశువులకు గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ పాణ్యం అసిస్టెంట్ డైరెక్టర్ కె. కమలాకర్ తెలిపారు.

# పత్తిలో మొగ్గలురాలటం కాయలకుళ్లు నివారణ చర్యలు అవసరం



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** నిరవదికంగా కురిసిన వర్షా లకు పత్తి పంటలో మొగ్గ, పూత, పిందె రాలటం జరుగు తుందని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వీటి నివారణ కోసం పోటాషియం నైట్రేట్ 5గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవా లన్నారు. తరువాత ప్లానోఫిక్స్ 1 మిల్లీలీటర్ ను ఐదు లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపా రు. అలాగే కాయలపై మచ్చలు ఏర్పడి పెద్దవిగా మారి కాయలు కుళ్లిపోయే అవకాశం ఉందన్నారు. కాయల కుళ్లు నివారణకు కాపర్‌అక్సిక్లోరైడ్ 30 గ్రాములు స్ట్రెప్టోసైక్లిన్1 గ్రాములు పది లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. యాజమాన్య పద్ధతులు పాటిస్తే నివారణ తగ్గుతుందన్నారు. రైతులు ఈ సూచనలను పాటించాలన్నారు.

# బసలదొడ్డి రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మీక తనిఖీ



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో స్థానిక రైతు సేవ కేంద్రాన్ని శనివారం మండల తహసీల్దార్ గీత ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి సుచరిత, ఆర్ఐ. జెర్మియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు వచ్చిన స్టాక్ వివరాలు, రైతులకు పంపిణీ చేసిన రికార్డులు, అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు జితేంద్రకు పలు సూచనలు చేశారు.

సూర్య www.suryaa.com



# నాణ్యమైన విద్యను అందించడమే ఎస్‌డిఆర్ ఆకాంక్ష కళాశాల ధ్యేయం







ఐఐటి ఎన్ఐటి ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన కొండారెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్** : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ కళాశాల ధ్యేయమని ఎస్ డి ఆర్ ఆకాంక్ష కళాశాల ఛైర్మెన్ శనివారపు కొండా రెడ్డి అన్నారు. తమ కళాశాల లో చదివి ఐఐటి ఎన్ఐటి ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభ లో కళాశాల ఛైర్మెన్ కొండారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ మేనేజ్మెంట్ అందించిన ప్రోత్సాహం, ఉత్తమమైన వాతావరణం వల్ల తమ కళాశాల విద్యార్థులు ఎన్. సృజన్ ఐఐటి మద్రాస్, సి ఎస్ సి (డేటా సైన్స్) సుస్మిత – ఎన్ ఐ టి వరంగల్, సివిల్ ఇంజనీరింగ్, హెచ్. ఖాశీ విశ్వనాథ్ రెడ్డి ( పిడబ్ల్యుడి ) – ఎన్ ఐ టి సిల్చర్, అస్సాం, మెకానికల్ ఇంజనీరింగ్, జి. బాలాజీ ట్రిబుల్ ఐటీ భోపాల్, సి ఎస్ సి (సైబర్ ఫిజికల్ సిస్టమ్స్),సరత్ – ట్రిబుల్ ఐటీ కాంచీపురం, మెకానికల్ ఇంజనీరింగ్ కె. చరణ్ నాయక్ – ట్రిబుల్ ఐటీ కొట్టాయం, కేరళ, సి ఎస్ సి, ఎం. యశ్వంత్ జి ఎఫ్ టి ఐ , గతి శక్తి విశ్వవిద్యాలయం, వడోదర, మెకానికల్ ఇంజనీరింగ్ (రైల్ ఇంజనీరింగ్)ఎస్. చంద్ర హాసిని రెడ్డి మణిపాల్ యూనివర్సిటీ దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు సాధించారన్నారు. స్థానిక విద్యార్థులకు ఉత్తమమైన వాతావరణం, నాణ్యమైన బోధన అందించడం వలన ఎస్ డి ఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక ఐ ఐ టి లు, ఎన్ ఐ టి, ట్రిబుల్ ఐటీల్లోఅడుగుపెడుతున్నారన్నారు.. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆశిస్తున్నామన్నారు. విద్యార్థులు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూతమ కళాశాల చైర్మన్ సహకారం, మేనేజ్మెంట్ ఇచ్చిన ప్రోత్సాహం వల్ల తాము ఈ విజయాలు సాధించగలిగామని, ఇకపై హైదరాబాద్, విజయవాడ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లి చదువు కోవాల్సిన అవసరం లేదని, నంద్యాల లోనే నీట్, జె ఈ ఈ తదితర ఎంట్రెన్స్ పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయని కాబట్టి విద్యార్థులకు ఎస్ డి ఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల నే సరైన ఎంపిక" అని అన్నారు.

# బ్రిటీష్ వారి తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి నిలిచిన ఆంధ్రకేసరి



ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారి తుపాకీ గుళ్లకు ఎదురునిలిచి బ్రిటీష్ వారికి ముచ్చెమటలు పట్టించిన మహానీయుడు ఆంధ్రకేసరి టంగటూరి ప్రకాశం పంతులు అని మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జిలాని బాషలు అభిప్రాయ పడ్డారు. శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా నగరంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1928లో మద్రాస్‌లో సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా సైమన్ గోబ్యాక్ హర్తాళ్‌కు భయపడి అగ్రనాయకులందరు పట్టణాన్ని విడిచిపోగా ప్రకాశం పంతులు ఒక్కరే స్వయంగా నిలబడి హర్తాళ్ జరిపారనిన్నారు. ఈ ఉద్యమంలో బ్రిటీష్ వారి తుపాకీకి బలైన ఒక యువకుడు వద్దకు వెళ్తున్న ప్రకాశం పంతులును ముందుకు కదిలితే తూటాలకు బలి కావాల్సి వస్తుందని బ్రిటీష్ సిపాయిలు హూంకరించారని అయితే ప్రకాశం పంతులు ఆవేశంతో చొక్కా విప్పి ముందుకు దూకి బ్రిటీష్ వారి తుపాకీకి తన గుండెను చూపించి కాల్చుకోండిరా అని ఎదురించిన ధీశాలి అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగిడాల అమన్, సయ్యద్ ఖాద్రి పాషా, బజారన్న, బతుకన్న, షేక్ ఖాజా హుస్సేన్, లాజరస్, ప్రతాప్, సత్యరాజు, సుబ్రమణ్యం, షేక్ మాలిక్ బాషా, కేశవరెడ్డి తదితరులున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి శోభాయాత్ర

### కోలాటం అడిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామంలో శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకొని శనివారం శోభాయాత్రను గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. దాదాపు 8రోజుల పాటు శ్రీకృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొని శోభయాత్రలో మహిళలతో కలిసి కోలాటం ఆడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం సత్యం, ధర్మం, న్యాయం, భక్తి మార్గాలకు ప్రతీక అని, నేటితరాలకు ఆయన భోధనలు స్ఫూర్తిదాయకం కావాలని సూచించారు. అనంతరం శోభయాత్రలో మహిళలు, యువతులు ఆనందోత్సాహాలతో కోలాటం ఆడి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామపెద్దలు, ప్రజలు పెద్దఎత్తున హజరై శ్రీకృష్ణ భజనలతో జయజయ ధ్వనులతో హోరెత్తించారు. శోభయాత్రను పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుమర్రి గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మోపూరి రామకృష్ణ, మోపూరి రాంభూపాల్, కుళ్ళాయప్ప, విఆర్‌ఓ రమేష్, సుధాకర్, లక్ష్మినారాయణ, అంజి, సుధాకర్, సుదర్శన్, శంకర్, కేశవులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల తయారీలో కేశవరెడ్డి విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కాలుష్య రహిత కర్నూలును నిర్మిద్దామన్న నినాదంతో ఏపి కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం వారి ఆద్వర్యంలో నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాలలో మట్టి వినాయకుడిని తయారు చేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. బంకమట్టితో బాల గణపతి, వీర గణపతి, శక్తి గణపతి మొదలైన వివిధ రూపాలలోని వినాయకులను తయారు చేసి తమ నైపుణ్యాలను చాటుకొని కాలుష్య రహిత కర్నూలుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్ కేశవరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ఏపి కాలుష్య నియంత్రణ మండలి వారు తమ పాఠశాలలో మట్టి వినాయకుని తయారీ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.





# వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని



కమిటీ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్సై

**మిడుతూరు మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణ జరుపుకోవాలని ఎస్ఐ ఓబులేసు అన్నారు మండల పరిధిలోని వినాయక చవితి ఉత్సవాలు జరుపుకునే కమిటీ నిర్వాహకులు ఆన్లైన్లోనే అప్లై చేసుకోవాలని అన్నారు అంతేకాకుండా అనుమతులు లేకుండా ఉత్సవాలు నిర్వహించరాదని ఎస్ఐ తెలిపారు వినాయక ఊరేగింపులో ఎలాంటి వివాదాల కు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కమిటీ నిర్వాహకులకు సూచించారు పెద్దల నుంచి వచ్చే ఆచారాలు సాంప్రదాయాలను మనం పాటించాలని, భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలి భక్తి గీతాలను తక్కువ సౌండ్ తో మండపం లో ఏర్పాటు చేసుకోవాలని డీజే కి అనుమతులు లేవని ఎస్ఐ సూచించారు కమ్యూనిర్వహకులకు మండపంలో ఎలక్ట్రికల్ వైర్స్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. వినాయక ఉత్సవాలు మూడు, ఐదు రోజులు తర్వాత నిమజ్జనం వెళ్లేటప్పుడు చిన్నపిల్లలు నిమజ్జనం చేసే సమయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వహించాలని ఎస్ఐ కోరారు నిబంధనలను పాటించడం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఓబులేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు సుబ్బయ్య హరి ప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ బాలాజీ సింగ్ కానిస్టేబుల్ శీను, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ కెఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా అనిమల్ డే కార్యక్రమం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్లో అనిమల్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ జంతువులు మనకు పకృతి ప్రసాదించిన బహుమతి అని మన జీవితంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. పకృతిని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడతాయని అన్నారు. ఈ దినోత్సవం ద్వారా జంతువుల పట్ల క్రూరత్వన్ని నివారించడం అంతరించిపోతున్న జంతు జాతులను రక్షించడం మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడటం ముఖ్య ఉద్దేశం అన్నారు. కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఏఓ రమణ మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామికి అమావాస్య పూజలు



కొమ్ము చెరువు ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బొడ్డువాని పల్లె, కొమ్ము చెరువు, కాల్వ గ్రామాల్లో వెలసిన ఆంజనేయ స్వామికి భక్తులు అమవాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని బొడ్డువానిపల్లె గ్రామంలో వీరాంజనేయ స్వామికి, కొమ్ము చెరువు ఆంజనేయ స్వామికి, కాల్వ గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామికి భక్తులు ఉదయం నుంచే వెళ్లి దర్శించుకున్నారు. ఆలయాల్లో భజనలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో అంతర్గత బదిలీలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**పరిపాలన సౌలభ్యం కోసం శ్రీశైల దేవస్థానంలో 22 మంది సిబ్బందిని అంతర్గత బదిలీలు చేశారు. ఈ మేరకు దేవస్థానం ఈవో శ్రీనివాసరావు వారికి ఆయా శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 7 మంది సూపరింటెంట్లు,సీనియర్ అసిస్టెంట్లు 4,జూనియర్ అసిస్టెంట్లు 6, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది 3, రికార్డ్ అసిస్టెంట్లు ఇద్దరు బదిలీ అయిన వారిలో వున్నారు.

# శ్రీశైల మల్లన్న క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం



క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తజనం

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీశైల మల్లన్న క్షేత్రానికి భక్తజనం శనివారం పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాల తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలం తరలివచ్చారు. ముందుగా పవిత్ర పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ క్యూలైన్లలో బారులు తీరారు. దీంతో ఉచిత,శీఘ్ర,అతి శీఘ్ర క్యూలైన్లు లన్నీ భక్తులతో కిక్కిరిసాయి. భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.

# పర్యావరణంను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మొక్కలు నాటి వాటిని పెంచి పర్యావరణంను పరిరక్షించుకోవాలసిన అవసరం అందరి పై ఉందని దీని పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదోని డివిజన్ డెవల్మెంట్ అధికారి బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో స్వచ్ఛా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అందులో బాగంగా మాన్సూన్ హైజిన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛా ఆంధ్ర కార్యక్రమం పై విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలలో పరిశుభ్రత ఆరోగ్యచైతన్యం పెంచాలన్నారు. పరిశుభ్రమైన గ్రామాలు ఆరోగ్యవంతమైన గ్రామాలు గా ఉంటాయన్నారు. అనంతరం గ్రామస్థులచే హ్యాండ్వాష్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇన్చార్జి ఎంపీడీఓ అనంతశయన, సింగిల్ విండో ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.




**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో అధికారులు శనివారం స్వచ్ఛంద్రా..స్వర్ణంద్రా కార్యక్రమం నిర్వహించారు.ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంద్రా.. స్వర్ణంద్రా కార్యక్రమం ద్వారా ఒక్క తీమ్ ఎంచుకొని గ్రామ పంచాయతీలు ఆరోగ్య వంతమైన గ్రామాలుగా తీర్చి దిద్దే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం అకాల వర్షాల కారణంగా అంటూ వ్యాధులు ప్రబ్లలే అవకాశం ఉన్నందున్న గ్రామాలలో ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, పరిసరల పరిశుభ్రత వంటి అంశాలపై గ్రామ పంచాయితీలలో మనవహారంగా ఏర్పడి ప్రజలకు అవగానా కల్పించారు. మండలంలో అధికారులు, గ్రామ పంచాయతీలలో గ్రామ స్తాయి అధికారులు ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థుల ఈ కార్యక్రమం ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా కంబదహాల్ లో పాఠశాల విద్యార్థులతో కలసి ర్యాలీగా గ్రామంలో తిరిగి బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి గ్రామంలో పారిశుధ్య నిర్వహణలో ప్రజలు స్వచ్ఛ కార్మికులకు సాకారం అందించి ఆరోగ్యావంతమైన గ్రామంగా తీర్చి దిద్దాడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలని పిఎస్ అభిషేక్ సూచించారు.



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే నవ్యాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి షాలు బాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం పాల్గొని నవ్యాంధ్ర – స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సర్పంచ్ ఎం ప్రకాశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవ్యాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, మన గ్రామ ప్రజలు కూడా ప్లాస్టిక్ వద్దు.. పచ్చధనం ముద్దు అని, ప్లాస్టిక్ వాడకం వల్ల రోగాలు వస్తాయని, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితం చేయాలంటే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి ముంగిట మొక్కలను పెంచాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి మంచినీరు వేడి చేసుకొని త్రాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా అందరం కలిసి కట్టుగా పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ

కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్ణా, టీడీపీ సీనియర్ నాయకులు రసూల్, మహబూబ్‌బాష, పెద్దన్న, ఫీల్డ్ అసిస్టెంట్ చింతలయ్య, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛ భారత్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దకడబూరుగ్రామం లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం అవర ణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ఉన్న వాటర్ పంపింగ్ నీటి క్లోరినేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభావతి దేవి. డిప్యూటీ ఎంపీడీవో మేకల జయరాముడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్ స్వచ్ఛభారత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం మండల పరిధిలోని డబ్ల్యూ కొత్తపల్లి ప్రాథమిక అరగ్యకేంద్రం నందు డాక్టర్ ఉస్సేని నేగల ఎంపి హెచ్ ఈ ఓ బాబయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ ఉస్సేని నేగల మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిరాష్టాన్ని స్వర్ణ ఆంధ్రప్రదేశ్ గా మార్చుడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అయన అన్నారు వర్షాలు ఎక్కువగా ఉండటం వలన ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డ్రైన్ లలో మురికి నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలు పరిశుభ్రత కు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి తమవంతుగా స్వచ్ఛత కార్యక్రమం లో పాల్గొని శ్రమాధానం చేసి పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించేందుకు భాగస్వాములు కావాలని అయన పిలుపు నిచ్చారు ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ సావిత్రి హాజరై పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షిస్తే కాలుష్యం నుంచి పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఆమె అన్నారు అనంతరం అధికారులు వైద్యసిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశాలతో పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించి డాక్టర్ ఉస్సేని నేగల వైద్య సిబ్బంది తో కలసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లోఎంపిడిఓ కే సావిత్రి వైద్యాధికారి ఉస్సేని నేగల, ఎంపి హెచ్ ఈ ఓ బాబయ్య, పంచాయతీ కార్యదర్శి మధు,వైద్య సిబ్బంది, ఏ ఎన్ ఎం లు ఆశాలు పాల్గొన్నారు



**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు మెడికల్ కళాశాల నందు స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మాన్సూన్ హైజిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే గుంతలు దోమలకు నివాసంగా మారుతాయని, అందుచేత పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండ గుంతలను పూడ్చాలని తెలిపారు. ఇష్టానుసారంగా చెత్త వేయకుండా యాంటీ లార్వల్ యాక్టివిటీలో భాగంగా క్రమం

తప్పకుండా స్ప్రే, ఫామింగ్ చేయడం మంచిదన్నారు. ఆహారం తీసుకునే ముందు, వాష్ రూం అనంతరం సబ్బులో చేతులను శుభ్రం చేసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణం చుట్టూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాన్సూన్ పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, కమ్యూనిటీ మెడిసన్ విభాగాధిపతులు డాక్టర్ సుధా కుమారి, ప్రొఫెసర్ డాక్టర్ ఎలిజబిత్, ఎన్‌సిసి కార్యక్రమ అధికారి అసోసియేసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. ప్రవీణ్, డా. ఉమామహేశ్వరి, డా. వెంకటేశ్వర్లు, డా. నాగార్జున, డా. కోటేశ్వరరావు, డా. హరీష్ లెక్చరర్ సురేష్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సాయిరాం, యుజీ, పిజీ వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా అధికారి పి శాంతికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛత దివాస్ ఈ నెల వర్షాకాలంలో తలెత్తే అనారోగ్య సమస్యలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల నందు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి అరుణ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.వై నాగప్రసాద్ బాబు, డిపిఓ డా. సంధ్యారెడ్డి, డెమో శ్రీనివాసులు శెట్టి, ఎస్ఓ హేమ సుందరం, డిపిహెచ్ఎన్ఓ శారదామణి, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, డివైహెచ్ఈఓ పద్మావతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు నావంతు కృషి చేస్తానని కర్నూలు ఎంపిడిఓ కార్యాలయం ముందు శనివారం ఎంపిడిఓ రఘునాథ్ కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయించాలన్నారు. తోటి వారికి కూడా వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ ఏపిఓ మధుబాబు, ఆయా గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలంలోని నాయకల్లు గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా యువ నాయకులు గౌరు జనార్థన్ రెడ్డి పాల్గొని చెత్త నుంచి వర్మికంపోస్ట్ ఎలా తయారు చేస్తున్నారని పరిశీలించారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ పరిసరాలను ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారని అడిగి

తెలుసుకున్నారు. ప్రతిఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానించారు.



గోడపత్రికలు విడుదల చేస్తున్న కమీషనర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగర ప్రజలు స్వచ్ఛతను యజ్ఞంగా భావిస్తేనే ఆరోగ్యమైన సమాజానికి బలమైన పునాదులు పడతాయని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ అన్నారు. శనివారం డాక్టర్స్ కాలనీ పార్కులో స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో, పరిసరాల పరిశుభ్రతకు అంతే ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛతలో ప్రజలు తమవంతు సహకారం అందించాలని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు పౌరులు, స్వచ్ఛంధ సంస్థలు కలిసి రావాలని కోరారు. ఈసారి మన్సూన్ హైజీన్ అనే అంశంపై అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, హైజీన్ పాటించడం తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని కమీషనర్ ఆశా వర్కర్లను ఆదేశించారు. తదనంతరం ప్రతిజ్ఞ చేయించి వర్షాకాలంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై గోడపత్రికలు ఆవిష్కరించారు. డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్యాధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంఈ శేషసాయి, ఎంఈ మనోహర్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈ నరేష్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్లు రఫీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



**మహానంది, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహమ్మద్ దౌలాలు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ నివాస్ కార్యక్రమాన్ని మహానంది గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. పాఠశాలల వద్ద విద్యార్థులకు చేతి శుభ్రతపై వైద్యాధికారులతో వివరించారు. మహానంది దేవస్థానం వద్ద ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే తిమ్మాపురం ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వేణు కార్తికేయ, ఎంపీహెచ్ ఈవో హుసేన్‌రెడ్డి, పీహెచ్ఎన్ అమీనాబీ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణంలో పిచ్చిమొక్కలను తొలగించి చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాలలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్,ఆయాశాఖలఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్‌సి,ఎస్‌టిల హక్కులు కాపాడడంలో బాధ్యత వహించాలి

**– అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ సులోచన**




మాట్లాడుతున్న అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ సులోచన

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఎస్‌సి, ఎస్‌టిల హక్కులను కాపాడడంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ శాఖ, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థలు తమవంతు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ సులోచన, లీగల్ సర్వీసెస్ యూనిట్ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌లు అన్నారు. రాష్ట్ర లీగల్ సెల్, జిల్లా న్యాయమూర్తి జి కబర్థి ఆదేశాల మేరకు శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి సూచనల మేరకు బి క్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకుడు డా.ఎస్ నాగస్వామి నాయక్ అధ్యక్షతన పిసిఆర్ చట్టం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నాగస్వామి నాయక్, రామకృష్ణ, విజయశేఖర్, సోమేష్, జబీన్ అక్తర్, ఉల్గోజిరావు, చిన్న మల్లేశ్వరుడు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 7 మందికి జరిమానా.. ఇద్దరికి జైలు శిక్ష

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 9 మందిలో నంద్యాల ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏడుగురుకి రూ.39 వేల జరిమాన, ఇద్దరికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం జావళి అల్ఫోన్స్ తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం జావళి అల్ఫోన్స్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా అందరూ పని చేయాలన్న జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం సేవించి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టుబడిన 9 మందిని విచారించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిపై చార్జి షీట్ దాఖలు చేసి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఇద్దరికి వారం రోజుల పాటు జైలు శిక్ష వేయడంతో పాటు మరో 7 మందికి రూ.39 వేల జరిమానా వి. దించినట్లు తెలిపారు. దువ్వూరు మండలం నారాయణపల్లెకు చెందిన ఏ హుస్సేనయ్య, నంద్యాలలోని గుడిపాడి గడ్డకు చెందిన ఎస్ బాబాఫ కృద్దీన్‌లకు వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అలాగే నందికోట్కూరుకు చెందిన కె. ప్రేమ్ రాజుకు రూ.3 వేలు, నంద్యాలకు చెందిన టి మోహన్‌బాబుకు రూ. 6 వేలు, పాణ్యంకు చెందిన ఎం శ్రీనివాసులుకు రూ.10 వేలు, నంద్యాలకు చెందిన ఎం విజయ్ కుమార్‌కు రూ.6 వేలు, ఎస్ ఇబ్రహీంకు రూ.4 వేలు, వెలుగోడు మండలం రేగడగూడుకు చెందిన షాబోలు శంకర్‌కు రూ.6 వేలు, ప్యాపిలీ మండలం నారాయణపల్లికి చెందిన గుండ్ల ఓబులేసుకు రూ.4 వేలు చొప్పున జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ వాహనదారులను హెచ్చరించారు. నంద్యాల ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించారు. నంద్యాల పట్టణ కేంద్రంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు.

# గొప్ప మనస్సు చాటుకున్న గ్రామస్తులు



పాఠశాల ఆవరణలో మట్టితో చదును చేయిస్తున్న గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** గత కొద్ది రోజుల క్రితం ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు మండల పరిధిలోని రాచర్ల ప్రాథమిక పాఠశాల ఆవరణం వర్షపు నీటితో నిండిపోయి బురదమయంగా మారిపోయింది. దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్ళేందుకు ఇబ్బందులు పడుతుండడాన్ని గమనించిన గ్రామస్తులు తక్షణమే గ్రామంలోని ట్రాక్టర్స్ యజమానులతో మాట్లాడి శనివారం ఉదయం నుండి దాదాపు 40 ట్రాక్టర్ల మట్టిని పాఠశాల ఆవరణలో వేసి చదును చేశారు. గ్రామస్తులు పాఠశాలపై ఇంతటి అభిమానాన్ని చాటుకోవడం చాలా గొప్ప విషయమనీ పలువురు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆగస్టు 15వ తేదిన పూర్వపు విద్యార్థులు పాఠశాలకు మైక్, పిల్లలకు రూ.25వేలు విలువైన బహుమతులు అందజేయడం సంతోషకరమని ప్రజలు పూర్వపు విద్యార్థులను అభినందించారు. అందులో భాగంగా వర్షపు నీటితో నిండిపోయి బురదమయంగా మారిన పాఠశాల ప్రాంగణాన్ని గ్రామస్తుల ఐక్యమత్యంతో పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం చాలా గొప్ప విషయమని పాఠశాల హెచ్‌ఎం గ్రామస్తులను కోరారు. అందుకు సహకరించిన గ్రామ నాయకులు దివాకర్‌రెడ్డి, ఎంపిటిసి రామ్మోహన్‌రెడ్డి, గ్రామ ట్రాక్టర్ యజమానులకు పాఠశాల హెచ్‌ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అగ్రహారం ఆంజనేయస్వామికి శ్రావణమాసం ముగింపు పూజలు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుందకు కిలో మీటర్ దూరంలో ఉన్న ఆగ్రహారం ఆంజనేయస్వామికి శ్రావణమాసం ముగింపు అమావాస్య పూజలను శనివారం భకులు విశేషంగా నిర్వహించారు.స్వామి వారికి ఉదయాన్నే పంచామృతాభిషేకం ,పుష్పార్చాన, మహామంగళారతి పూజలను అర్చకులు విశేషంగా జరిపించారు.స్వామి వారికి పూలు,ఆకుల అలంకరణ విశేషంగా చేశారు.భక్తులు విరిగా హజరై స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు జరిపించి నైవేద్యాలను సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.సాయంత్రం నుండి ఆదివారం తెల్ల వారి జామున వరకు భక్తులు భజనాలతో పూజలు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో హజరైయ్యారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది.







# వినాయక చవితి పండుగను ప్రశాతంగా జరుపుకోండి

**★ శాంతి సమావేశంలో పత్తికొండ డిఎస్పీ బావిగడ్డ వెంకటరామయ్య**



మాట్లాడుతున్న డిఎస్పీ వెంకటరామయ్య

**హొళగుంద,మేజర్‌న్యూస్:** ఈ నెల 27వ తేదిన జరిగే వినాయక చవతి పండుగను సాంప్రదాయబద్దంగా,శాంతియుతంగా,కలిసికట్టుగా ప్రశాంతంగా జరుపుకోవాలనిమండల భక్తులకు పత్తికొండ డిఎస్పీ బావిగడ్డ వెంకటరామయ్య తెలియజేశారు.స్థానిక పోలీసు స్టేషన్‌లో వినాయక చవతి పండుగను దృష్టిలో ఉంచుకుని శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వహకులు పోలీసుల అనుమతిని తప్పని సరి తీసుకోవాలన్నా రు.దేవాలయాల్లో,వీధులలో మంటపాలను ఏర్పాటు చేసే సమయంలో జాగ్రత్తలు వహించాలన్నారు.సరదా పండుగను శాంతియూతంగా జరుపుకోవాలన్నారు.మూడు రోజుల్లో నిమజ్జన రోజు విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో యువత అల్లర్లు,గొడవలను సృష్టిస్తే తగు చర్యలు చేపడుతామని హెచ్చరించారు.కులమతాలకు అనుగుణంగా అందరు కలిసికట్టు పండుగను జరుపుకోవాలని సూచించారు.పోలీసులకు సహకరించి పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు.సమావేశంలో ఆలూరు సిఐ రవిశంకర్‌రెడ్డి ఇన్‌చార్జీ తహశీల్దార్ నిజాముద్దీన్,ఎస్ఐ దిలీప్‌కుమార్ పోలీసు సిబ్బంది కమిటి నిర్వహకులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడుగా సునీల్ రెడ్డి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా కర్నూలుకి చెందిన యస్ సునీల్ కుమార్ రెడ్డిని నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. సునీల్ రెడ్డి విద్యార్థి దశ నుండి ఏబివిపి కార్యకర్తగా, ఆదోనిలో ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడిగా, ఆదోని మండల కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. అనేక సమస్యలపై ఉద్యమాలు చేసిన సునీల్ రెడ్డిని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, సీనియర్ నాయకులు కపిలేశ్వరయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు జివిస్ నాగరాజు, రామస్వామి, ప్రేమ్ కుమార్, కాశీ విశ్వనాథ్, సాయి ప్రదీప్‌లు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి పరిషత్ పూర్వ కార్యకర్తలు మహేంద్ర, సూర్య, మహేష్‌లు సునీల్ రెడ్డికి శుబాకాంక్షలు తెలియజేశారు. ఏబివిపి సంభాగ్ ప్రముఖ్ నాగఫణి శాస్త్రి, విభాగ్ కన్వీనర్ ఎర్రిస్వామి, కార్యకర్తలు సన్మానించారు.

# ఎస్సీ వర్గీకరణ ఎంగిలి మెతుకులతో సమానం

**– మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్**



**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** దేశంలోని ఎస్‌సి వర్గీకరణలో భాగంగా 1108ఎస్‌సి కులాలకు సమానంగా ఎలా పంచుతారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. శనివారం నగరంలోని రెవెన్యూ భవన్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్‌సి దళితుల ఐక్యతను నిర్మూలించడం కోసం మోడీ, చంద్రబాబునాయుడుల కుట్ర అన్నారు. ఎస్‌సి రిజర్వేషన్ ద్వారా లబ్ది పొందేది నలుగురు మాత్రమేనని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 59ఎస్‌సి వర్గాలకు సమంగా పంపకాల నిర్వహణ ఎలా సాధ్యమన్నారు. దేశంలోని ప్రతి ఎస్‌సి వర్గీయులకు సంపద విషయంలోనూ, భూములు, రాజకీయ క్యాబినెట్‌లో, మంత్రి పదవుల విషయంలోనూ, సుప్రీం కోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో ఇండస్ట్రీస్‌లలో రిజర్వేషన్ అక్కర్లేదన్నారు. ఎస్‌సి వర్గీయుల దళితులకు ఎంగిలి మెతుకులు బిక్షగా వేయడం సమంజసం కాదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాల సామాజిక వర్గీయులు శాంతియుత పోరాటానికి రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల బాలముని, మునెమ్మ, ధనుష్, గోవర్ధన్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం



మాట్లాడుతున్న కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో బాధపడే వారికి, 70ఏళ్లు పైబడిన ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందించి త్వరగా బెయిల్ మంజూరయ్యేలా కృషి చేస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి అన్నారు. శనివారం మహిళా కారాగారమును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగి తమ శిక్షను పూర్తి చేసుకోవాలన్నారు. ఖైదీలకు అందించే ఆహారాన్ని, రేషన్‌ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైదీలను కోర్టు వాయిదాలకు కచ్చితంగా హాజరు చేయాలని ఆదేశించారు. జైలు అధికారుల నుంచి ఏమైనా సమస్యలున్నాయా అని మహిళా ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ న్యాయవాది సులోచన, ఖైదీలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలు

**– మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలింపు**



గాయపడిన విద్యార్థి జయవర్ధన్



చికిత్స నిమిత్తం తరలిస్తున్న దృశ్యం



ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలో శనివారం సాయంత్రం జాతీయ రహదారిపై ట్రాక్టర్ ఢీ కొని విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘనట జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని తరిగోపుల గ్రామానికి చెందిన భూషన్న, సావిత్రిల కుమారుడు జయవర్ధన్ మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. సాయంకాలం పాఠశాల విడిచిన సమయంలో జాతీయ రహదారి దగ్గరకు వచ్చి బస్సు ఎక్కేందుకు వెళ్తుండగా పాములపాడు వైపు నుంచి వస్తున్న ట్రాక్టర్ జయవర్ధన్‌ను ఢీ కొట్టడంతో తలకు తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వారి వాహనంలో నందికోట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. విద్యార్థి జయవర్ధన్ పరిస్థితి విషమంగా ఉండటంతో నందికోట్కూరు వైద్యాధికారులు మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. ప్రస్తుతం జయవర్ధన్ చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థి ప్రమాదానికి గురైన ట్రాక్టర్ పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామానికి చెందినదని, డ్రైవర్ పరారీలో ఉన్నాడు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి జయవర్ధన్‌ను ఎంఈవో చిన్న మద్దిలేటి, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్‌లు ఆసుపత్రిలో ఉండి పర్యవేక్షిస్తున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం.. స్వచ్ఛాంధ్రకు శాపం

- అమలు కాని కార్యక్రమం.. అంతులేని నిర్లక్ష్యం
- ఫోటోలకే పరిమితమైన అధికార యంత్రాంగం
- బండిఆత్మకూరులో కానరాని స్వచ్ఛత

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం వలన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఫోటోలకే పరిమితమైంది. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలంలో ఆగష్టు నెల 3వ శనివారం నిర్వహించాల్సిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కార్యక్రమం ప్లకార్డులు పట్టుకుని ఫోటోలకే పరిమితమయ్యారు అధికారులు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఎక్కడా సమావేశమై ప్రజలకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. గతంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినప్పుడు డ్రైనేజీ పూడికతీత పనులు, నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు హరిత రాయబారుల ద్వారా గ్రామాల్లో వీధుల వెంట ప్రజలతో అధికారులు మమేకమై వీధులను శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టేవారు. అయితే రాను రాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ఫోటోలకే పరిమితమైంది. దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా పారిశుధ్యం పేరుకుపోయి దుర్వాసనలు వెదజల్లుతూ ప్రజలు రోగాల బారినపడే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం గొప్పదైనప్పటికి బండిఆత్మకూరు మండలంలో అధికారుల నిర్లక్ష్యంతో లక్ష్యం నీరు గారిపోతుంది. అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది. ఇప్పటికే గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో అధిక వర్షాల కారణంగా పారిశుధ్యం ఎక్కువై ప్రజలు విషజ్వరాలతో అల్లాడుతూ అవస్తలు పడుతున్నారు. మండల కేంద్రమైన బండిఆత్మకూరులో మలేరియా వ్యాధి సోకి విజయలక్ష్మి అనే 14 సంవత్సరాల బాలిక నంద్యాలలో ఓ ప్రముఖ ఆసుపత్రిలో గత నాలుగు రోజుల నుంచి చికిత్స తీసుకుంటుంది. మలేరియా అధికారులు తాము కష్టపడకుండా హరిత రాయబారులు, ఆశా వర్కర్లతో సర్వే చేయించుకుని అంతా బాగుందని మమా అనేపించే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుధ్య పనులు అధికారులు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.


కుందూ నది సంత మార్కెట్‌లో


మోడల్ స్కూల్‌కు వెళ్లే దారిలో


బైటిపేటలో డ్రైనేజ్ కాలువ

# ఆలయంలో చోరితో చలించిన అధికారులు

- నిఘానేత్రాలు ఏర్పాటుకై ముందుకు
- విచారణలో పోలీసులు ..
- ఆలయ కమిటీ వర్గపోరుతోనే దుశ్చర్యలు?

( సూర్య ఎఫెక్ట్ )

**నందవరం, మేజర్‌న్యూస్ :** పవిత్రపుణ్యక్షేత్రం గురజాల శ్రీ రామలింగేశ్వర ఆలయంలో యాంపిల్ ఫైర్ దొంగలించబడిన విషయం 'సూర్య' వెలుగులోకి తెచ్చింది. బుక్కరాయుల కాలంనాటి ఆలయ నిర్మాణం చేపట్టినా, ఈఆలయానికి ద్వాపర, త్రేతా యుగాల చరిత్ర ఉంది. అలాంటి ఆలయానికి 111 ఎకరాల దేవాదాయ భూములు ఉన్నాయి. ఆదాయం ఉన్నా ఆలయంపై నిఘానేత్రాలు లేకపోవడంలో చోరీలు ఆరంభం అయ్యాయి అనే మేజర్‌న్యూస్ కథనంపై ఎట్టకేలకు దేవాదాయశాఖ అధికారులు చలించారనే చెప్పవచ్చు, శనివారం వెలుబడిన వార్తకథనం తో ఆలయంలో నిఘానేత్రాలు ఏర్పాటుకు రంగం సిద్దం చేవారు ఈనేపద్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసే వారు ఆలయం సందర్శించినట్లు గ్రామస్తులు విలేఖర్లకు వెల్లడించారు. దీనిపై దేవాదాయశాఖ అధికారులు నందవరం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చెయ్యగా ఎస్ఐ కేశవ్ కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు వెల్లడించారు. అయితే ఓ భక్తుడు ఇటీవలనే గంటానాధం ఆలయానికి అందించారని అది గంటగంటకు భక్తి శ్లోకాలు వినిపించి సమయం తెలుపుతున్న నేపద్యంలో దాన్ని చోరీ చెయ్యాలని వచ్చిన వారికి రాత్రివేళ కావడంతో అర్థం కాక యాంపిల్ ఫైర్‌ను దొంగలించారని గ్రామస్తుల్లో ఓ వాదన ఉండగా గ్రామంలో ఆలయ కమిటికోసం పోటీ నెలకుని వర్గపోరుతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడి ఉంటారన్న మరో వాదనలేక పోలేదు. ఈ ఆలయంలో పెత్తనం కోసం ఒక కుటుంబం రెండుగా వర్గపోరును పెట్టుకున్న నేపద్యంలోనే ఎన్నడు లేని విదంగా ఇలాంటి అక్రమ చర్యలకు పూనుకున్నారని తెలుస్తుంది. నియోజకవర్గం ప్రతినిధి లాంటి వారిపై అలయ కమిటి బేరాలపై పత్రికల్లో ఇండివార్చి నంత సులువుగా చోరిలతో మరోరాజకీయానికి తెరలేపుంటారని సమాచారం.. ఏదిఏమైనా ఆలయ అదికారులు నిఘా నేత్రాలు ఏర్పాటుకు అడుగు ముందుకే య్యడం హర్షించదగ్గ విషయంగా గ్రామస్తులు పేర్కోంటున్నారు.

## ఆస్తి పన్ను మదింపులో పొరపాట్లు జరిగితే ఉపేక్షించబోము



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆస్తి పన్ను మదింపులో పొరపాట్లు జరిగితే ఉపేక్ష ఉండదని కమీషనర్ పి విశ్వనాథ్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌కి ఆదాయం పెంచుకునేందుకు ఆస్తి పన్ను మదింపు కీలకమని, అందులో నిర్లక్ష్యం సహించబోమన్నారు. పనితీరు మెరుగుపరుచుకోకపోతే కఠిన చర్యలు తప్పవని వివిధ శాఖల అధికారులను ఆయన హెచ్చరించారు. డిమాండ్లకు తగ్గట్టు పన్ను వసూళ్లు జరగకపోతే రెండు, మూడుసార్లు నోటీసులు ఇచ్చిన తర్వాత కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి 25ఏళ్ల లీజు గడువు ముగిసిన 120మున్సిపల్ షాపుల లీజు దారులకు నోటీసులు జారీ చేయాలని ఈ నెల 30న వేలంపాట నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓలు జునైద్, ఇశ్రాయేలు, వాజిద్, ఆర్ఐలు పాల్గొన్నారు.

## శాఖల పురోగతిపై అధికారులతో సమీక్ష

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**వివిధ శాఖల పనితీరు, పురోగతిపై జిల్లా కలెక్టర్ రాజకుమారి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖలకు సంబంధించిన కీ పనితీరు ఇండికేటర్స్, ఆర్‌టీజీఎస్ లెన్స్‌పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శాఖల పురోగతి కోసం కీ పనితీరు ఇండికేటర్స్‌ను కేటాయించడం జరిగిందన్నారు. సదరు ఇండికేటర్స్ ఆధారంగా శాఖల పురోగతిపై ఉన్నతాధికారుల సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సరైన వివరాలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో సీపీఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న ప్రజలు ప్రశాంత వాతావరణంలో చవితి పర్వదినాన్ని నిర్వహించుకోవాలని ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది పోలీస్ స్టేషన్‌లో మండలంలో వినాయక చవితి నిర్వహిస్తున్న కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో వినాయక చవితిని నిర్వహించుకునే వారు కమిటీని ఏర్పాటు చేసుకోవాలని పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద క్యూఆర్‌కోడ్ డౌన్‌లోడ్ చేసుకొని ప్రదర్శించాలని అన్నారు. నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. మండపాల వద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించుకోవాలని అన్నారు. రోడ్లపై బ్యానర్లు, ఫెక్సీలు, పందిర్ల వలన ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని అన్నారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో సామరస్యంగా ఉంటూ ఇతర కులాలకు, మతాలకు వ్యతిరేక నినాదాలు చేయరాదని అన్నారు. కమిటీనే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. మరికొన్ని సూచనలను, సలహాలు చేశారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించాలి




**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ ఉపాధ్యాయులకు ఇంటర్ డిస్ట్రిక్ట్ బదిలీల ఉత్తర్వులు సవరించాలని ఏపీ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య పట్టణ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు దేవేంద్రుడు, మహేంద్రా రెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో శనివారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 506,507 ద్వారా స్పెషల్ క్యాటగిరీలో మున్సిపల్ ఉపాధ్యాయులు అనేక మందికి లాభం చేకూర్చిందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలోని ఉపాధ్యాయులకు, మున్సిపల్ వ్యవస్థలోని మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీల విషయంలో గల సంక్లిష్టతలను దృష్టిలో పెట్టుకుని జీరో సర్వీస్ బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంటిఎఫ్ పట్టణ గౌరవాధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దస్తగిరి, సభ్యులు నాగశేషులు, ఆనంద్, ఈశ్వర్ రెడ్డి, సురేష్, ప్రసాద్ రావు, మహమ్మద్ రఫీ, శ్రీనివాసులు, లక్ష్మీదేవి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి మండల పరిధిలోని చిగిళి గ్రామంలో ఆరుగురు విద్యార్థులు మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే. ఈ విషయాన్ని తెలుసుకొన్న ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శనివా రం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. గ్రామ స్వరాజ నిధి వడ్డీ డబ్బుల సహాయంతో ప్రతి కుటుంబానికి ఆహార భత్యంను సహాయం చేస్తూ, ఆరుగురు బాధితుల కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏపిసి ధనుంజయ్య, సిఓ దుర్గా ప్రసాద్, గంగాధర్, కౌన్సిలర్ లక్ష్మీదేవి, ప్రతాప్, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి




**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రహమాన్,తహసీల్దారు పద్మావతమ్మలు సూచించారు. శనివారం బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా గ్రామాలలో సచివాలయ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది పలువురు గ్రామ నాయకులు ప్రజలతో స్వర్ణ ఆంధ్ర%-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బండి ఆత్మకూరు మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి,తహసీల్దారు అధర్వంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు .అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం వీధుల వెంట దోమల నివారణ కోసం స్ప్రే చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ అనూష, ఎమ్ ఈ ఓ మోహన్ రెడ్డి,సర్పంచ్ సంధ్య,పంచాయతీ కార్యదర్శి అక్బర్,మలేరియా అధికారి చక్రవర్తి, ఏఎన్ఎం పుష్పలత , అంగన్వాడి టీచర్ ఆనందమ్మ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

